

మురమండలో సీమంతాలు, అన్నప్రాసన

ప్రజాశక్తి-కడియం

మండలంలోని మురమండ గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో సోమవారం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎసిడిపిఒ టి.కనకవల్లి మాట్లాడుతూ పోషణ బట్వాడా కార్యక్రమంలో భాగంగా మార్చి 9 నుంచి 23 వరకూ గర్భిణులకు ఆహారపు అలవాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం విధిగా గర్భిణులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జి.సత్యశ్రీ, సిహెచ్.నాగమణి, టి.శాంతకుమారి, ఎం.విజయకుమారి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఇళ్లలోకి జిఎస్ఎల్ ఆసుపత్రి వ్యర్థాలు

- హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యం
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-రాజానగరం

కార్పొరేట్ ఆసుపత్రి వ్యర్థాలు ఇళ్లలోకి వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రజలు అనారోగ్యం బారిన పడాల్సి వస్తుందని భయాందోళనలు చెందుతున్నారు. రాజానగరం రావుల చెరువు గట్టు ప్రక్కన ఉన్న శ్మసాన వాటిక భూమిలో జిఎస్ఎల్ మెడికల్ కళాశాల జనరల్ ఆసుపత్రి రోగులు ఉపయోగించిన వ్యర్థాలు మెడికల్ కళాశాల వాహనాల్లో తీసుకుని వచ్చి వేస్తున్నారు. ఇవి సమీపంలో నివాసం ఉంటున్న ఇళ్లలోకి వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిఎస్ఎల్ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో రోగులకు ఉపయోగించిన సెలైన్ బాటిల్స్, శస్త్ర చికిత్స చేసినప్పుడు రక్తంతో తడిసిన దూది, గాజు గుడ్డలు, గడువు ముగిసిన మందులు, రోగులు తిన్న ఆహార పదార్థాలు తదితర వాటిని శ్మశానంలోకి లారీలు, ట్రాక్టర్లతో తీసుకుని వచ్చి ప్లాస్టిక్ సంచుల్లో మూటలు కట్టి వేస్తున్నారు. నిబంధనల ప్రకారం శస్త్ర చికిత్స సమయంలో రోగులకు వాడిన దూదులు, ఇంజక్షన్స్ తదిరత వాటిని బయోమెడికల్ కంపెనీలకు పంపి మెడికల్ వ్యర్థాలను దహనం చేయాలి. ఈ నిబంధనలు తుంగలో తొక్కి జిఎస్ఎల్ మెడికల్ కళాశాల నుండి వచ్చే వ్యర్థాలను నేరుగా శ్మశానంలోని తీసుకుని వచ్చి వేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీసుకుని వచ్చిన వ్యర్థాలను రాత్రి సమయంలో నిప్పు పెట్టి అంటిస్తున్నారు. దీంతో సమీపంలోని ఇళ్లలోకి నల్లటి కెమికల్ పొగ ఆవరించి దగ్గు, కళ్లు మంటలు, చర్మంపై దద్దుర్లు వస్తున్నాయని భయాందోళనలు చెందుతున్నారు. మరోపక్క రక్తంతో తడిసిన గుడ్డలు, బట్టలు, మందులు గాలికి ఎగురుతూ ఇళ్లలోకి నేరుగా వస్తున్నాయి. దీనిపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జిఎస్ఎల్ మెడికల్ వ్యర్థాలను తీసుకొచ్చిన కళాశాలకు చెందిన ట్రాక్టర్‌ను అడ్డుకున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మెడికల్ కళాశాల వ్యర్థాలను శ్మశాన వాటికలో వేయకుండా నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



శ్మశాన వాటికలో కాలుతున్న జిఎస్ఎల్ వ్యర్థాలు



మానవ అవయవాలు వస్తున్నాయి

ప్రతి రోజూ జిఎస్ఎల్ మెడికల్ జనరల్ ఆసుపత్రిలో రోగులు శస్త్ర చికిత్సలో ఉపయోగించినవి రాజానగరం శ్మశాన వాటికలో వేస్తున్నారు. దీని వల్ల మా ఇళ్లలోకి సంగం కాలిన గుడ్డలు, నల్లటి కెమికల్ పొగ వచ్చి అనారోగ్యం పాలవుతున్నాము. మానవ శరీర అవయవాలు వస్తున్నాయి. వెంటనే ఈ పరిస్థితిని నివారించాలని కోరుతున్నాము.

- సమ్మింగి లోవరాజు, రాజాగనరం.



వ్యర్థాలను కుక్కలు తింటున్నాయి

జిఎస్ఎల్ మెడికల్ కళాశాల వ్యర్థాలను శ్మశానంలో పారవేయడంతో వాటిని కుక్కలు పీక్కు తింటున్నాయి. దీంతో వాటికి పిచ్చి ఎక్కి మనుషులను కరుస్తున్నాయి. గ్రామస్తులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అధికారులు దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి.

- గొడ్డు శివశంకర్, రాజానగరం.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ మాధవీలత

ఎన్నికల నియమావళిపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాధవీలత సోమవారం ఎస్‌పి పి.జగదీష్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ, శాసనసభకు సార్వత్రిక ఎన్నికల సమయంలో భారీ మొత్తంలో నగదు లావాదేవీలు, నగదు, వస్తు రూపంలో పంపిణీ, మద్యం పంపిణీ తదితర నివేదికలకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ నోడల్ ఏజెన్సీలు నిర్దేశించిన వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజలు ఎన్నికల సమయంలో రూ.50 వేలకు మించిన నగదు వెంట తీసుకుని వెళ్ళే సందర్భంలో తగిన ఆధారాలు చూపాలన్నారు. లేని ఎడల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అటువంటి వాటిని సీజ్ చేస్తాయ్నఇ చెప్పారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు ఇఎస్ఎంఎస్ యాప్‌లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లాగిన్ అవ్వాలని స్పష్టం చేశారు. నిఘా తనిఖీల్లో, చెక్ పోస్టుల వద్ద స్వాధీనం చేసుకున్న వాటి వివరాలను నిర్దేశించిన కాలవ్యవధిలో నమోదు చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలనానరు. ఇది వన్ స్టాప్ కాంటాక్ట్‌గా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎక్కువ మొత్తంలో సరుకులు, రూ.50 వేలు మించి నగదు రూపంలో వ్యక్తులు తీసుకుని వారీ వద్ద సదరు నగదు లావాదేవీలు సంబంధించిన నిర్ధారణ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని అన్నారు. ఎవరైనా రూ.10 లక్షల పైబడి తీసుకువెళ్తే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఆ మొత్తాన్ని సీజ్ చేస్తాయన్నారు. అనంతరం వాటికి సంబంధించిన ధ్రువపత్రాల ఆధారాలను అందజేస్తే విడుదల చేస్తారని చెప్పారు. విమానాశ్రయంలో వాణిజ్య, వాణిజ్యేతర విమానాశ్రయాలు, హెలిప్యాడ్‌లలో పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, బ్యాగేజీల స్క్రీనింగ్, ఫిజికల్ చెకింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఏదైనా ప్రాంగణంలో నగదు లేదా ఇతర విలువైన వస్తువుల నిల్వకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణపై ఫ్లయింగ్ స్క్వాడ్ ఎస్ఒపిని అనుసరించాన్నారు. వ్యయ పరిశీలకుడు, నోడల్ అధికారి, జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ నోడల్ అధికారికి ఆదాయం పన్ను తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ ఆడిట్ అధికారి వెంకటేశ్వరరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వి.సోమశేఖర్, జిల్లా రవాణా అధికారి కెవి.కృష్ణారావు, జిల్లా ఎక్సైజ్ అధికారి వై.శ్రీలత, స్టేట్ జిఎస్‌టి జాయింట్ కమిషనర్ జె.నీరజ, జిల్లా అటవీ అధికారి బి.నాగంజు, ఐటి అధికారి రాజశేఖర్, సెంట్రల్ జిఎస్‌టి ప్రతినిధి శ్రీధర్, సహాయ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కె.జయ, మౌనిక పాల్గొన్నారు.

సజావుగా పదో తరగతి పరీక్షలు : కలెక్టర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా ప్రారంభం అయ్యాయనికలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక కంబాల పేట, సిజెఆర్ఎం మున్సిపల్ స్కూల్లో 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలోని 137 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 25,399 మంది విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని, ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ పరీక్ష నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు. సోమవారం పరీక్షకు 23,998 మంది (90 శాతం) హాజరు కాగా, 1401 మంది గైర్హాజరైనట్టు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్దా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, అక్కడ అత్యవసర మందులు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు వసతి అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించినట్టు చెప్పారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిఇఒను ఆదేశించామన్నారు. స్క్వాడ్ బృందాలు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ఆయా స్కూల్స్ ఆధ్వర్యాన చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. కలెక్టర్ వెంట డిఇఒ కె.వాసుదేవ రావు ఉన్నారు.



పరీక్షలను పరిశీలిస్తున్న కలెక్టర్ మాధవీలత

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్థానిక వైటిసి శిక్షణా కార్యాలయ ఆవరణలో ఎన్నిల ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో భాగంగా 16 విభాగాల ఆధ్వర్యాన ఎన్నికల నిర్వహణా వ్యవస్థను పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. ఆ మేరకు అక్కడ పని చేస్తున్న అధికారులు, సిబ్బందికి విధులను నిర్వర్తించడం కోసం తాత్కాలికంగా ఆయా విభాగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో విధులను నిర్వర్తించడం కోసం అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేసినట్టు చెప్పారు.

కిక్ బాక్సింగ్‌లో 'నన్నయ'కు కాంస్యం

ప్రజాశక్తి-రాజానగరం

ఆల్ ఇండియా యూనివర్సిటీస్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థి సిహెచ్ దినేష్ కాంస్య పతకాన్ని సాధించాడని విసి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. విశ్వవిద్యాలయంలో దినేష్‌కు సోమవారం కాంస్య పతకాన్ని ప్రదానం చేసి విసి అభినందించారు మీరట్‌లోని స్వామి వివేకానంద సుభార్తి విశ్వవిద్యాలయంలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీస్ జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో సిహెచ్.దినేష్ కిక్ బాక్సింగ్ అథ్లెట్ 81 కేజీల బరువు విభాగంలో ఈ పతకాన్నికైవసం చేసుకున్నారని చెప్పారు. దినేష్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అయిన రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్నాడని తెలిపారు. ఎంతో కృషి పట్టుదలతో క్రీడల్లో రాణిస్తున్న గ్రామీణ యువతకు దినేష్ స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో దినేష్ మరిన్ని విజయాలను సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ బి.రామ్ గోపాల్, కల్నల్ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.మధుకుమార్, రాజోలు కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.



దినేష్ ను అభినందిస్తున్న విసి



సమావేశంలో మాట్లాడుతున్న కందుల దుర్గేష్

పెరవలిని అభివృద్ధి చేస్తా : దుర్గేష్

ప్రజాశక్తి-పెరవలి

తనను గులిపిస్తే పెరవలి మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని జనసేన పార్టీ నిడదవోలు నియోజకవర్గ అభ్యర్థి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. సోమవారం నిర్వహించిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరవలి మండలం జనసేన పార్టీకి కంచుకోటగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమానం గల నాయకులు, కార్యకర్తలు విశేషంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మండలం నుంచి 20000 మెజారిటీ వచ్చేలా మండల నాయకులు, కార్యకర్తలు విశేష కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఇన్‌ఛార్జి లేనప్పటికీ నాలుగు ఎంపిటిసిలు, ఒక సర్పంచ్, అత్యధిక వార్డు మెంబర్లను కైవసం చేసుకున్న ఘనత పెరవలి మండలంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పిప్పర రవికుమార్, ఉపాధ్యక్షుడు పెనుగుర్తి నాగరాజు, చల్లా రాంబాబు జిల్లా కార్యదర్శి తుల చినబాబు, సౌజన్య, కోటిపల్లి మురళీకష్ణ, పులిదిండి నాగరాజు, సంగీత నాగు, శివ, గుబ్బల వెంకటేష్, వీరవాల్లి శ్రీను, పొప్పాప్పు శ్రీను, కొప్పెల్ల నాని, నాగన్న, సత్తిబాబు, దాశం మాణిక్యం, మూర్తి పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రారంభం

జిల్లావ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి.

ప్రజాశక్తి-యంత్రాంగం

గోపాలపురం మండలంలోని మొదటి రోజు పది పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, మహేశ్వరరావు తెలిపారు. మండలంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో మొదటిరోజు పరీక్షకు 1,021 మంది విద్యార్థులకుగాను 866 మంది విద్యార్థులు మాత్రం పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. 155 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు తెలిపారు.

పెరవలి మండలంలో 903 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్టు ఎంఇఒలు బిబిఎస్.స్వరూప్, ఎస్.నూర్జాన్ తెలిపారు. మండల పరిధిలోని 5 పరీక్షా కేంద్రాల్లో సోమవారం 845 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైట్టు చెప్పారు. 58 మంది పరీక్షకు గైర్హాజరైనట్టు తెలిపారు.

గోకవరం మండలంలో 794 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఎంఇఒలు బి.గైరమ్మ, ఎం.చిమ్మరాజు దొర తెలిపారు. 54 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్టు తెలిపారు. రంపఎర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన వంకర గీతాశ్రీ పరీక్షలు రాయలేని కారణంగా ఆమెకు సహాయంగా మరో విద్యార్థి హాజరయ్యారు. డిఇఒ ఆదేశాల మేరకు మానవతా దృక్పథంతో అనుమతి ఇచ్చినట్టు తెలిపారు.



తాళ్లపూడిలో పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు



తాళ్లపూడి మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో మొదటి రోజు 638 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని,78 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారని ఎంఇఒలు బాలామణి, నెహ్రూజీ తెలిపారు.

చాగల్లు మండలం మూడు సెంటర్లలో 394 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఇఒలు వి.ఖాదర్ బాబు, సిహెచ్.సుధాకర్ తెలిపారు.

ఉండ్రాజవరం పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు నిరీక్షించడం కనిపించింది. తమ పిల్లలు పరీక్ష ఎలా రాస్తున్నారు, పేపర్ ఎలా ఉంది అనే విషయాలపై తల్లిదండ్రులు చర్చించుకున్నారు. మండలంలోని 15 గ్రామాల విద్యార్థులకు అధికారులు 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలం మొత్తం సుమారు 1100 మంది తొలి రోజు పరీక్షకు హాజరయ్యారు.

దేవరపల్లి మండలంలో ఐదు సెంటర్లలో 948 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఇఒలు మాణిక్యం, తిరుమలదాసు, కెఆర్ఎస్‌వి.అప్పారావు తెలిపారు.

ఎన్నికల నియమాలను పాటించాలి

ప్రజాశక్తి-చాగల్లు

రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అధికారులు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు విధిగా పాటించాలని తహశీల్దారు ఎం.సావిత్రి, ఎంపిడిఒ ఎన్.బుజ్జి ఆదేశించారు. సోమవారం తమశీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేటు స్థలాల్లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల నాయకుల ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. సొంత స్థలాల్లో ఫ్లెక్సీలు, హోర్డింగులు పెట్టుకుంటే తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలన్నారు. రాజకీయ నాయకులు ఎన్నికల నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా సహకరించాలని కోరారు. ప్రసారాలకు వినియోగించే మైక్ సెట్‌లు, వాహనాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోమవారం మాజీ మంత్రి, వైసిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి తోట నరసింహం సమక్షంలో సుమారు 25 కుటుంబాలకు చెందిన వారు పార్టీలో చేశారు. వైసిపి సీనియర్ నాయకుడు బొప్పన సత్తిబాబు ఆధ్వర్యంలో కొల్లం సంపత్ కుమార్, పుల్ల రమణ, ఆగంటి రవి, కొల్లి ప్రసాద్, మల్లపరెడ్డి వెంకట ఆనందరావు, బౌరిశెట్టి జగదీష్, పాలాటి నాగేశ్వరరావు పి.రాములు తదితరులు చేరారు. వారికి తోట నరసింహం పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.



కండువాలు వేసి ఆహ్వానిస్తున్న తోట నరసింహం



సంబరాలు చేసుకుంటున్న వైసిపి నాయకులు

పుల్లలపాడులో వైసిపి సంబరాలు

ప్రజాశక్తి-నల్లజర్ల


వైసిపి గోపాలపురం నియోజకవర్గం అభ్యర్థిగా తానేటి వనిత ఖరారైన నేపథ్యంలో పుల్లలపాడు గ్రామ సర్పంచ్ అల్లూరి సూర్యచంద్రరావు ఆధ్వర్యాన సంబరాలు నిర్వహించారు. గోపాలపురం నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిగా మంత్రి వనిత వచ్చిన అతి కొద్ది సమయంలోనే మండలంలోని అనేక సమస్యలకు పరిష్కారం చూపించి ప్రజల మద్దతు పొందారన్నారు. అనంతరం గ్రామంలో ఆదివారం రాత్రి మద్దిపాటి ప్రసాద్ యూత్ ఆధ్వర్యంలో నీలపాల మహేష్ కేక్ కట్ చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బుడుపుల బాబ్జి, తాడిగడప సుధీర్, కొక్కిరపాటి వెంకట్రావు, మట్ట నరేష్ పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో 10 మందికి గాయాలు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. సోమవారం 10 మందిపై దాడి చేయడంతో వారు గాయాల పాలయ్యారు. గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో పిచ్చి కుక్కలు ప్రజలపై దాడులు చేస్తున్నాయని, తక్షణమే కుక్కల నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కార్టూ'నిజం'





పార్టీలో చేరిన వారితో నాయకులు

టిడిపి, జనసేన ఆధ్వర్యాన బిసి గర్జన

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని కలవలపల్లి గ్రామంలో టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యాన సోమవారం బిసి గర్జన సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ కొవ్వూరు ఇన్‌ఛార్జి టివి.రామారావు మాట్లాడారు. తాను ఎంఎల్‌ఎగా రండగా బ్రాహ్మణగూడెం నుంచి కల్వలపల్లి వరకూ వరకు సిసి రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు వేశామని, ఈ రోజు వరకు రోడ్లు వేసిన పాపాన పోలేదని చెప్పారు. టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వైఎస్.జగన్ పాలన వచ్చిన తరువాత బిసిలపైన దాడులు పెరిగాయన్నారు. బిసిలకు గతంలో 34 శాతం రిజర్వేషన్ ఉంటే దాన్ని జగన్మోహన్ రెడ్డి 24 శాతానికి తగ్గించివేశాడని చెప్పారు. జగన్ ప్రతిదానికి బటన్ నొక్కుతా అంటున్నారని, కానీ అది ఎకౌంట్‌లో పడుతుందో లేదో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రం అంతా అప్పుల్లో కూరుకుపోయిందని మళ్లీ చంద్రబాబు వస్తే తప్ప అభివృద్ధి సాధ్యం కాదన్నారు. కలవలపల్లి 11వ వార్డుకు చెందిన దిగుమర్తి నాగరాజు, మల్లుల వెంకటేశ్వరరావు, గండ్రోతు సూరిబాబు తదితలు పార్టీలో చేశారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం భారతదేశ పౌరులకు అవసరమని లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక అభిప్రాయపడింది. సోమవారం స్థానిక సుందరయ్య భవన్లో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక సమావేశం కన్వీనర్ అయితాబత్తుల రామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దళిత సంఘాలు, మైనార్టీ సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు హాజరై మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చడానికి అధికారంలోకి వచ్చామని బిజెపి మంత్రులు మాట్లాడుతున్నారని, కాని నరేంద్ర మోడీ రాజ్యాంగం చాలా గొప్పదని మాట్లాడుతున్నారని అన్నారు. ఈ రకమైన ద్వంద్వ వైఖరితో ప్రజలను మోసగిస్తూ మెజారిటీ హిందువుల ఓట్లను కొల్లగొట్టడం కోసం ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తరతరాలుగా భారతదేశంలో నివసిస్తూ స్వాతంత్ర పోరాటంలో దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ముస్లింలను, మైనార్టీలను ఈ దేశం నుంచి వెళ్లగొట్టాలని రహస్య జెండాతో బిజెపి పనిచేస్తుందని దుయ్యబట్టారు. సిఎఎ ద్వారా ప్రజల మధ్య విభజన తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఇటువంటి బిజెపికి ఆంధ్ర రాష్ట్రంలోని మూడు ప్రధానమైన రాజకీయ పార్టీలు వత్తాసు పలుకుతూ బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయన్నారు. బిజెపిని మరోసారి అధికారంలోకి రాకుండా చేయాల్సిన అవసరం మొత్తం భారత ప్రజానీకానికి ఉందని అన్నారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాజ్యాంగ రక్షణ కోసం పనిచేస్తుందని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిలుస్తుందని తెలిపారు. అందుకోసం రాబోయే కాలంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక రూపాల్లో కార్యక్రమాలు చేపట్టాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది జవహర్ అలీ, ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు, సిపిఎం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్, ఆరోపిఎ నాయకులు పిట్టా వరప్రసాద్, అంబేద్కర్ కన్వీనర్ నలాల శివ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు కంచర్ల సత్తిరాజు, రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ నాయకులు కాశీ బాలయ్య, సమాచార హక్కు కార్యకర్త పప్పు దుర్గారమేష్, ఐఎఫ్‌టియు నాయకులు జె.వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కెవిసి శ్రీనివాస్, ఐలు నాయకులు సిహెచ్.అజయ్ కుమార్, కెవిపిఎస్ నాయకులు సురేష్, మానవ హక్కుల వేదిక కార్యదర్శి పోలాబత్తుల శ్రీనివాసరావు, సైపుల్ల, నజీరుద్దీన్, రచయిత గడుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.


సమావేశంలో చర్చిస్తున్న లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రతినిధులు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - గండేపల్లి, రాజానగరం

ఆసుపత్రికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన సోమవారం రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. ఈ ప్రమాదానికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు...మండలంలోని ఎన్ టి రాజాపురానికి చెందిన పిల్లి దుర్గారావు ఆయన భార్య లోవకుమారి రామమహేంద్రవరం నగరానికి ఆసుపత్రి పనిపై బైక్‌పై వెళ్లారు. ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో రాజానగరం ఎస్‌టిఐసి కళాశాల వద్ద హైవేపై ట్రాలీ లారీ ఢీకొనడంతో లోవకుమారి (38) అక్కడికక్కడే మృతి చెందింది. భర్త గాయాలపాలయ్యారు. ఈ ఘటనకు ఇద్దరు కుమారులున్నారు. సంఘటనా స్థలం వద్ద భార్య మృతదేహంపై భర్త పడి విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఈ విషయం తెలిసిన వెంటనే మృతురాలి కుమారులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. జడ్‌పిటిసి సభ్యులు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

230 బైండోవర్ కేసులు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని 17 గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా 230 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ సోమవారం తెలిపారు. బైండోవర్ కేసులు నమోదుచేసిన వారిని తహశీల్దార్ కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాడుతున్న 8 మంది అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై సిబ్బందితో కలిసి సోమవారం దాడులు నిర్వహించారు. గ్రామ శివారులో పేకాట స్థావరం దాడిచేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3700 నగదును, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎన్ఎన్ పట్నం గ్రామానికి చెందిన వైసిపికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. సోమవారం టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరపుల సత్యప్రభ ఎన్ఎన్ పట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన,.బిజెపి కూటమి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, కావున ఓటర్లు తమ విలువైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, ఎంపిపి గటిమల రాజ్యలక్ష్మి, మాజీ ఎంపిపిలుభాస్కర్ బాబు, పైల సాంబశివరావు, స్థానిక నాయకులు అప్పలనాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు అల్లం బాబు, నాగం రాము పాల్గొన్నారు.

సీతారాంపురంలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని పార్టీ నాయకులు కోరంగి పంచాయతీ సీతారాంపురంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి టేకుమూడి అనంతలక్ష్మి, మాజీ జడ్పిటిసి పొన్నమండ రామలక్ష్మి ఆధ్వర్యంలో సీతారాంపురం, గొల్లల వీధి, కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాడ్రేవు వీరబాబు, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, నడింపల్లి వినోద్, కొప్పిశెట్టి చంటి, గంజా సూరిబాబు, కృష్ణవేణి, సోమరాజు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలోని దోమడ గ్రామంలో సోమవారం వైసిపి అనపర్తి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మికి మహిళలు పెద్ద ఎత్తున హారతు లిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే జగన్ లక్ష్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తన భర్త సత్తి సూర్యనారాయణరెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. మరోసారి వైసిపికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సువిధా, సి విజిల్, ఎమ్‌సిసి, ఎమ్‌సిఎంసి, వీడియో రికార్డింగ్ మోనటరింగ్ విభాగం, మీడియా పాయింట్ తదితర విభాగాలను ఎస్‌పి పి.జగదీష్‌తో కలెక్టర్ మాధవీలత కలిసి పరిశీలించారు. అనంతరము కలెక్టరేట్ లో ఎన్నికల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయడంలో భాగంగా వివిధ రకాల విధులను నిర్వర్తించే వారూ అందచేసే నివేదికలు ఎప్పటికప్పుడు ఈ సిఐ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ లో సి విజిల్ ద్వారా వచ్చె ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కచ్చితంగా 100 నిమిషాల్లో ప్రతిస్పందన ఉండాలని, నివేదికలు పంపించాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి ఆలస్యతానికి తావు ఇవ్వరదన్నారు. నామినేషన్ల దాఖలు, రాజకీయా పార్టీల సమావేశాలకు అనుమతులు తదితర అంశాలపై రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించడం, సందేహాలు నివృత్తి చేసేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిరంతరం అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. మాస్టర్ ట్రయినర్ ఇతర సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, ఆన్లైన్‌లో ఏ ఏ నివేదికలు పంపడం పై అవగాహన కల్పించడం జరుగుతోందనీ అధికారులు కలెక్టర్ కి వివారించారు. టివిల్లో, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై, వివిధ పత్రికల్లో వచ్చే కథనాలు పై ప్రత్యేక నిఘా పెట్టి, ఎమ్‌సిసి ఉల్లంఘనలకు పాల్పడే వారికి నోటీసులు ఇవ్వటం, వాటికి చెందిన సమాచారాన్ని ఎన్నికల కమిషన్ కి పంపడం జరగాలన్నారు.

యానాం వార్తలు

గవర్నర్ తమిళిసై రాజీనామా

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళ్ సై సౌందర్యరాజన్ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామా లేఖను పంపించారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.

ముగిసిన ఎన్ఎస్ఎస్ క్యాంపు

ప్రజాశక్తి - యానాం

యానాంలోని డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వారం రోజుల పాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారంతో ముగిసింది. చివరి రోజున వలంటీర్లకు, విద్యార్థులకు యోగా, ధ్యానంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ముగింపు సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి, డాక్టర్ శాంతి కుమార్, ఎన్ఎస్ఎస్ రీజనల్ కో-ఆర్డినేటర్ సిహెచ్.కృష్ణ సుధాకర్, కళాశాల హెచ్ఒడిలు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ఈ సభలో వలంటీర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఎన్ఎస్ఎస్ పిఒలు డాక్టర్ సిహెచ్.నరేష్, ఎస్.శ్రీనివాస్ పర్యవేక్షించారు.

10వ తరగతి పరీక్షకు 617 మంది హాజరు

ప్రజాశక్తి - యానాం

10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. యానం నియోజకవర్గంలో మొత్తం 620 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సివుండగా 617 మంది హాజరయ్యారు. యానాంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గవర్నమెంట్ హైస్కూల్ మెట్టకూరులో మొత్తం విద్యార్థులు 190 మందికి 188 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఎంజిఆర్ బాయ్స్ హైస్కూల్లో 220 మంది పరీక్షకు హాజరయ్యారు. ఎస్‌ఆర్‌ఎస్‌పిబిఆర్ఎస్ గవర్నమెంట్ హైస్కూల్ కనకాలపేటలో 210 మందికి 209 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ తెలిపారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మురుగన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో డిఆర్ఒ సమావేశం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు రాజకీయ నాయకుల ప్రచా రాలకు ఉపయోగించే కరపత్రాలు, గోడ పత్రికలను ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ముద్రించాలని డిఆర్ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో డిపిఆర్ఒ డి.నాగార్జునతో కలిసి జిల్లాలోని వివిధ ప్రింటింగ్ ప్రెస్ యజమా నులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో ప్రింటింగ్ ప్రెస్ యజమా నులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు రానున్న మే నెల 13న ఎన్నిక జరగనుందన్నారు. భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు ఉపయోగించే కరపత్రాలు, గోడ పత్రికలు ఇతర ప్రచార పత్రాలను ముద్రించాలన్నారు. గోడ పత్రికలు, కరపత్రికలకు సంబంధించిన సైజ్, ధర, కాపీల సంఖ్య వంటి అంశాల్లో తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను పాటించాలన్నారు. వివిధ ప్రింటింగ్ ప్రెస్‌లలో ముద్రించిన వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రచార పత్రాలను ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ ప్రెస్‌లకు సంబంధించిన ప్రతినిధులు కెవి.జానకిరామ్, సిహెచ్.కిరణ్‌కుమార్, పి.రాజేష్, జి.శ్రీను, జె.రామకృష్ణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ తిప్పేనాయక్

కొంగోడులో టిడిపి, జనసేన ప్రచారం


ప్రచారంలో నానాజీ, పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి - కరప

ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సోమవారం మండలంలోని కొంగోడు గ్రామంలో వారు పర్యటించి ఇంటింటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. వైసిపి వాళ్ల చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. సంక్షేమానికి మేము దూరం కాదని, అర్హులైన వారందరికీ ప్రతి పథకాన్ని అమలు చేయాలన్నదే తమ డిమాండ్ అని అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని బలపరిచి గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుల్లిపల్లి శ్రీనివాసరావు, జనసేన నాయకులు వనుం నారాయణ రావు, కోటగిరి మహేంద్రబాబు, చుండ్రు వెంకన్న రాయ్‌చౌదరి, మామిడాల వెంకటేష్, ఆట్ల గోవిందరాజు, పంపన కన్నారావు పాల్గొన్నారు.

హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ఈ లెక్కింపులో రూ.30,92,530 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. 95 రోజులకు సంబంధించిన హుండీలను మరిడమ్మ దేవస్థానం ఎసి సిహెచ్.రామమోహన్‌రావు, దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ చల్లా ఉదయబాబునాయుడు, కాకినాడ సంత చెరువు కనకదుర్గ దేవస్థానం ఇఒ జోకా సత్యనారాయణల సమక్షంలో హుండీలను తెరిసి ఆదాయాన్ని లెక్కించారు. హుండీల ద్వారా రూ.25,72,940, అన్నదాన హుండీల ద్వారా రూ 5,19,560 ఆదాయం సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, కర్మకర్తలు కుంచే వెంకన్న, అడబాల జగ్గారావు, అర్చ కులు లు పాల్గొ న్నారు.


కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టండి: కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గర పడుతున్నందున పన్ను వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఆదేశించారు. సోమవారం స్మార్ట్‌సిటీ కార్యాలయంలో పన్నుల వసూళ్ళపై అదనపు కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.45 కోట్లు డిమాండ్‌కు గాను ఇప్పటికే రూ.36 కోట్లు వసూళ్ళు అయ్యిందన్నారు. మిగిలిన 9 కోట్లను మార్చి నెలాఖరునాటికి వసూళ్ళు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పన్ను వసూళ్ళలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి నూరుశాతం వసూళ్ళు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్తిపన్నులతోపాటు ఖాళీస్థలాలు, కుళాయిపన్నుల వసూళ్ళపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పాతబకాయిలకు సంబంధించి వడ్డీరాయితీ ఉన్నందున పన్ను బకాయిదారులకు వివరించి వాటిపై కూడా దృష్టి పెట్టాలన్నారు. అదే సమయంలో ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు. ప్రజలు చెల్లించే పన్నులతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో మీడియా బాధ్యత కీలకం

ప్రజాశక్తి-అమలాపురం

పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలు - నిర్వహణ లో మీడియా బాధ్యత కీలకమని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు మీడియా ధవీకరణ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులకు సార్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహణ తీరు పాత్రికేయుల పాత్ర అంశంపై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికే యులతో అవగాహన కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వ ర్యంలో ఎంసిఎంసి కమిటీ కన్వీనర్ డిఐపిఆర్ఒ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర కీలకమైనదన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే దిశగా ప్రసార మాధ్యమాల ద్వారా ఓ టర్లను చైతన్య పరచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కు సంబంధించిన సమాచారాన్ని మీడియా కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందన్నారు ఎన్ని కల వార్తల సేకరణ నిమిత్తం మీడియా ప్రతినిధులకు పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియల కు సంబంధించి ఎన్నికల కమిషన్ చే పాసులు జారీ చేస్తామన్నారు ఎన్నికల వార్తలు వాస్తవికతను ప్రతిబింబించేలా మాత్రమే రాయాలని, పెయిడ్ న్యూస్ అసత్య వార్తలు ప్రచురిస్తే ఎన్నికల సంఘం తీసుకుని చర్యలకు బాధ్యత వహించాల్సి వస్తుంద న్నారు ఎన్నికలకు సంబంధించి మీడియా ద్వారా ప్రసారం చేసే ప్రకటనలకు ముందుగా ఎంసిఎంసి అనుమతులతో ధ్రువపత్రాలు తప్పని సరిగా పొందాలన్నారు. బాధ్యతా రహితంగా సామాజిక మాధ్యమాల్లో అసత్య వార్తలను పోస్ట్ చేస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సిబ్బంది, అధికారులతో సమానంగా మీడియా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించాలని కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి పాత్రికే యులు వాస్తవమైన సమాచారంతో కూడిన రిపోర్టింగ్ చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఉల్లంఘనలపై వార్తలు రాసి అభ్యర్థులకు, ప్రజలకు అవగాహన కలిగించడానికి మీడియా కృషి చేయాలని స్పష్టం చేశారు. ఎంసి ఎంసి కన్వీనర్ డిఐపిఆర్ఓ కె లక్ష్మీనారాయణ పెయిడ్ న్యూస్ మీడియా సర్టిఫికేష న్ మానిటరింగ్ అంశాలపై పాత్రికేయులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సవివరంగా అవగాహన కల్పించారు. . ఎన్నికల మార్గ దర్శకాలు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై తీసుకునే చర్యలను ఆయన మీడియాకు వివరించారు.ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యతపై స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు ప్రసార మాధ్యమాల ద్వారా తీసుకోవాలన్నారు. జిల్లా గ్రామ వార్డు సచి వాలయ నోడల్ అధికారి కె. భీమేశ్వ రరావు పాత్రికేయులు అనుసరించాల్సిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని గూర్చి వివరించారు. డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు పరిష్కారం మీడియా పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ పార్లమెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎం.ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నా రు.

పట్టణంలో 'గడప..గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణం 28 వ వార్డు చింతపల్లి సూరన్న నగర్ లో సోమవారం గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ అమలు చేసిన పథకాల గురించి ప్రజలకు సూర్యప్రకాష్ వివరించారు. రాబోతున్న ఎన్నికల్లో వైసిపి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ చైర్ పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి శ్రీధర్, వైస్ చైర్ పర్సన్ చింతపల్లి నాగేశ్వరరావు, వార్డు నాయకులు వీరన్న శెట్టి , కుడుపూడి భీమ శంకర్ , దంగేటి సూరిబాబు, కుడిపూడి రామకృష్ణ, యనమదల మల్లి తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సూర్య ప్రకాష్

నూకాంబిక అమ్మవారి జాతరపై సమీక్ష

ప్రజాశక్తి-ఆలమూరు

ఆలమూరు తహశీల్దార్ కార్యాలయంలో చింతలూరు నూకంబిక అమ్మవారి ఉత్సవాలపై కొత్తపేట ఆర్‌డిఒ జివివి.సత్యనారాయణ పలు శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ కో-ఆర్డినేషన్ చైర్మన్ జివివి.సత్యనారాయణ అధ్యక్షతన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, రామచంద్రపురం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 7న జాతర, 8న తీర్థం, 9న ఉగాది నుంచి నెల రోజులు పాటు జరిగే అమ్మవారి ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్‌డిఒ అన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ, పారిశుధ్యం, శాంతి భద్రతలు, మంచినీరు, అగ్నిమాపక శాఖలతో చర్చించి సలహాలు ఇచ్చారు. యాత్రికులకు అందించే ఏర్పాటు సౌకర్యాలపై చర్చించారు. కార్యక్రమంలో డిఎల్‌డిఒ రాజేశ్వరరావు, తహశీల్దార్ అనిల్ కుమార్, ఎంపిడిఒ మేరీ రోజ్, సిఐ రామ్ కుమార్, ఎస్ఐ శ్రీను నాయక్. ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్. శివరామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ భాస్కర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న ఆర్‌డిఒ సత్యనారాయణ

ప్రమాదకరంగా అంబేద్కర్ కాలనీ రోడ్డు

ప్రజాశక్తి-మండపేట

ఏడిద గ్రామంలోని అంబేద్కర్ నగర్ లోని కాలనీ రోడ్డు దిగిపోయి ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు దిగిపోవడంతో డ్రయిన్ మూసుకు పోయింది. దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం అంతటా అభివద్ధి పనులు జరుగుతున్న ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవడం ఆంతర్యం ఏమిటని ఇది నిర్లక్ష్యమా లేక నిధులు లేమా అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్డుకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.


ధ్వంసమైన అంబేద్కర్ నగర్ కాలనీ రోడ్డుల


సమాజంలో మాట్లాడుతున్న ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

ఎపికి ప్రత్యేక హోదా అమలు చేయని బిజెపి

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్రంలో బిజెపి ఎపికి ప్రత్యేక హోదా అమలు చేయలేదని, పోలవరం పూర్తి చేయలేదని, రాజధాని నిర్మాణానికి సహాయం చేయలేదని పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలను ఏమీ అమలు చేయలేదని ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ విమర్శించారు. సోమవారం పట్టణంలోనీ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎపికి కేంద్రంలోని బిజెపి తీరని ద్రోహం చేసిందని అన్నారు. ఎపిలో మోడీ కూటమిని ఓడిస్తే నే రాష్ట్రానికి ఆత్మ గౌరవం, అభివృద్ధి వుంటుందన్నారు మోడీ కూటమిలో రహస్య మిత్రుడు జగన్ మోహన్ రెడ్డి అయితే బహిరంగ మిత్రులు చంద్ర బాబు, పవన్ కళ్యాణ్‌లని అన్నారు. అయినప్పటికీ మోడీతో కూటమి కోసం జగన్, చంద్ర బాబు , పవన్ కళ్యాణ్ పొత్తులకు పాకులాడటం సిగ్గు చేటని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ పెరిగిం దన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కీలక భూమిక పోషిస్తుంది అని అన్నారు. సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాసరావు, ముషిణి రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శిలు అయితాబత్తుల సుభాషిణి, మాచవరపు శ్రీమన్నారాయణ. పిసిసి అధికార ప్రతినిధి గెడ్డం సురేష్ బాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులతో విప్పర్తి ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి -మామిడికుదురు

లూటుకుర్రు, బాడిలంక ప్రాంతాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులను పి గన్నవరం వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించుకున్నారు వారిని తమ విజయానికి సహరించాలని కోరారు. ఆయన వెంట జక్కంపూడి తాతాజీ, తొరం భాస్కర్ రావు, కొనుకు నాగరాజు, నెల్లి దుర్గా ప్రసాద్, చింతా రామకృష్ణ, కొమ్ముల రాము తదితరులు పాల్గొన్నారు.